అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RN TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :56 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ 28 శుక్రవారం నవంబర్ 2025



# గేమ్ చేంజర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- ముఖ్యమంత్రి తర్వాత బలమైన నేతగా గుర్తింపు
-క్లిష్ట సమయంలో పార్టీకి గేమ్ చేంజర్ గా పొంగులేటి
- ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలో క్లీన్ స్వీప్ లో ముఖ్య పాత్ర

2

అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్ హైద్రాబాద్:
తెలంగాణ రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని, బలమైన ముద్రను వేసుకున్న నాయకులలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒకరు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల రాజకీయాలపై ఆయనకున్న పట్టు, ఆయన ప్రభావం అపారం. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తర్వాత పార్టీలో అత్యంత బలమైన, ఆకర్షణీయమైన నేతగా ఆయనకు గుర్తింపు ఉంది.

**రేవంత్ రెడ్డి తర్వాత బలమైన నేతగా గుర్తింపు**

తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి దూకుడు, ప్రజాకర్షణ తిరుగులేనివి. అయితే, ఆయన తర్వాత కాంగ్రెస్ పార్టీలో సంస్థాగతంగా, ప్రాంతీయంగా బలమైన పునాది కలిగిన నేతగా పొంగులేటి శ్రీనివాసరెడ్డిని చాలా మంది పరిగణిస్తారు.శ్రీనివాసరెడ్డికి ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో విస్తృతమైన జనబలం,సామాజిక వర్గాల మద్దతు,

## గ్లోబల్ సమ్మిట్‌పై సిఎం రేవంత్ సమీక్ష

పాలసీ డాక్యుమెంట్‌పై భేటీలో చర్చ



హైదరాబాద్,నవంబర్27
తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై రోజూ వరుస సమీక్షలు చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డి గురువారం పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో రోజుకో అంశంపై చర్చిస్తున్నారు. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్‌పై ఈ భేటీలో చర్చించారు. పాలసీ డాక్యుమెంట్‌పై సీఎం రేవంత్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా.. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని సూచించారు. 2034 నాటికి ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దేలా స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీలో ఉండాలని స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ పాలసీ, భవిష్యత్ ప్రణాళికలు వివరించేలా పాలసీ డాక్యుమెంట్ ఉండాలని అధికారులకు సూచించారు. కాగా డిసెంబర్ 8,9 తేదీల్లో ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించనున్నట్లు సీఎం రేవంత్ ఇప్పటికే వెల్లడించారు. కేంద్ర మంత్రులతో పాటు సమ్మిట్‌కు ఆహ్వానించాల్సిన దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖుల జాబితా ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు.




2

- బిఆర్ఎస్ హయాంలో ధరణి తెర వెనుక జరిగిన లక్షల కోట్ల భూమాయ
- కేటీఆర్ చేస్తున్న ప్రస్తుత హిల్ట్ పాలసీ ఆరోపణలకు కౌంటర్‌గా కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తున్న 'గత చరిత్ర'.

# భూమాయ

అక్షరవిజేత,ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్ :
ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ 'భూ కుట్ర' ఆరోపణలు చేస్తుంటే, గత పదేళ్లలో తెలంగాణ భూ చిత్రపటమే మారిపోయిందని, ధరణి పోర్టల్ సాకుతో లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు మాయమయ్యాయని అధికారిక నివేదికలు ఘోషిస్తున్నాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించిన కమిటీలు, హైకోర్టు విచారణల్లో బయటపడ్డ సంచలన నిజాలు ఇవే ధరణి 'లెక్కల' గారడీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 'ధరణి' పోర్టల్ లోపాలను సరిచేయడానికి సీనియర్ నాయకుడు ఎం. కోదండరెడ్డి నేతృత్వంలో ఐదుగురు సభ్యుల కమిటీని వేసింది.ఈ కమిటీ ప్రాథమిక నివేదికలో బయటపడ్డ లెక్కలు దిమ్మతిరిగేలా ఉన్నాయి.

## ఆన్‌లైన్ కంటెంట్‌పై బాధ్యత ఉండాల్సిందే:

-సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

2



## పవన్ కల్యాణ్‌వి తెలివితక్కువ మాటలు: జగదీశ్ రెడ్డి ఫైర్

-కోనసీమకు తెలంగాణ నేతల దిష్టి తగిలిందన్న పవన్ కల్యాణ్
-పవన్‌వి తెలివితక్కువ మాటలంటూ జగదీష్ రెడ్డి కౌంటర్

2



-మా దిష్టి కాదు, ఏపీ వాళ్ల దిష్టే హైదరాబాద్‌కు తగిలిందన్న జగదీశ్
-మెదడు వాడకుండా మాట్లాడేవాళ్లు డిప్యూటీ సీఎంలయ్యారంటూ విమర్శ
-రెండు రాష్ట్రాల మధ్య రాజకీయ దుమారం రేపిన 'దిష్టి' వ్యాఖ్యలు

# గేమ్ చేంజర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

యువతలో మంచి ఫాలోయింగ్ ఉంది.సంక్షోభ నాయకత్వం కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా ఆయన అనేక మంది నాయకులను, కార్యకర్తలను తన వెంట నడిపించారు. సొంత పార్టీలో ఆయన మాటకి, నిర్ణయానికి విలువ పెరిగింది.

**ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో 'ఒంటి చేత్తో గెలిపించిన నేత '**

2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంలో పొంగులేటి పోషించిన పాత్ర అత్యంత కీలకమైనది. ముఖ్యంగా ఆయన ప్రాబల్యం ఉన్న రెండు ఉమ్మడి జిల్లాల్లో సాధించిన ఫలితాలు అద్భుతం. కంచుకోట ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొత్తం 10 అసెంబ్లీ స్థానాలకు గాను, కాంగ్రెస్ పార్టీ ఏకంగా 9 స్థానాలను గెలుచుకుంది. ఈ విజయం వెనుక పొంగులేటి వ్యక్తిగత చరిష్మా, అచంచలమైన పోరాటం స్పష్టంగా కనిపించింది. తన అనుచరులకు టికెట్లు ఇప్పించడంలో, వారిని గెలిపించుకోవడంలో ఆయన ఒంటిచేతి పోరాటం చేశారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలోనూ కాంగ్రెస్ పార్టీ గణనీయమైన స్థానాలను గెలుచుకోవడానికి ఆయన ప్రభావం దోహదపడింది. ఈ రెండు జిల్లాలో బలమైన సిట్టింగ్ మంత్రులను, బలమైన బీఆర్ఎస్ నేతలను ఓడించడంలో పొంగులేటి వ్యూహాలు ఫలించాయి. దీనితో ఆయన్ని 'ఒంటిచేత్తో గెలిపించిన నేత'గా ప్రజలు, పార్టీ కార్యకర్తలు గుర్తించారు.

**పాలనలో తనదైన ముద్ర**

ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వంలో రెవెన్యూ %ఢ% హౌసింగ్, ఐ అండ్ పీ ఆర్ శాఖల మంత్రిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి పనిచేస్తున్నారు. ప్రభుత్వ పాలనలో ఆయన తనదైన శైలిని ప్రదర్శిస్తున్నారు. కీలకమైన రెవెన్యూ శాఖను నిర్వహిస్తున్న ఆయన, ప్రస్తుతం రాష్ట్రంలోని ధరణి పోర్టల్ వలన ప్రజలు ఇబ్బందులు పడ్డారని గుర్తించి భూ భారతి పై దృష్టి సారించారు. ముఖ్యంగా సాదబైనమా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పూర్తిపై తనదైన శైలిలో సమీక్షలు నిర్వహిస్తూ, పనులు వేగవంతం చేయడానికి కృషి చేస్తున్నారు. సొంత గూడు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లుతో ప్రభుత్వ పాలనలో తనదైన ముద్ర వేశారు.మంత్రి అయిన తర్వాత కూడా ఆయన సామాన్యులకు, కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారం కోసం చొరవ తీసుకుంటున్నారు.మొత్తం మీద, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలంగాణ రాజకీయాల్లో ఒక 'గేమ్ ఛేంజర్'లిగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. ఆయన వ్యక్తిగత బలం, రాజకీయ వ్యూహం మరియు పాలనపై చూపుతున్న శ్రద్ధ ఆయనను భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి తీసుకువెళ్లే అవకాశం ఉంది.

**పొంగులేటి రాజకీయ పంథాలోని కీలక సంఘటనలు**

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజకీయ ప్రస్థానంలో కొన్ని ముఖ్య ఘట్టాలు, రాష్ట్ర రాజకీయాలపై ఆయన ప్రభావాన్ని, ఆయనకున్న తిరుగులేని శక్తిని స్పష్టంగా తెలియజేశాయి.

**వైసీపీ ఏకైక ఎంపీగా రికార్డు**

2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలి ఎన్నికల్లో, పొంగులేటి వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) అభ్యర్థిగా ఖమ్మం పార్లమెంట్ స్థానం నుంచి గెలుపొందారు. ఈ విజయం ఆనాటి రాష్ట్ర రాజకీయాల్లో ఒక ప్రత్యేక సంఘటన. తెలంగాణలో వైసీపీ బలం లేని సమయంలో, కేవలం తన వ్యక్తిగత బలం మరియు సంబంధాల ఆధారంగా ఆయన ఎంపీగా గెలిచారు. ఇది ఆయనను కేవలం ఒక ప్రాంతీయ నాయకుడిగానే కాకుండా, పార్టీలకు అతీతమైన మద్దతును కూడగట్టగల బలమైన వ్యక్తిగా నిరూపించింది. 2014 ఎన్నికల తరువాత, తెలంగాణలో రాజకీయ సమీకరణాల దృష్ట్యా, పొంగులేటి అప్పటి అధికార పార్టీ అయిన తెలంగాణ రాష్ట్ర సమితి బీఆర్ఎస్ లో చేరారు. ఆయన చేరిక అధికార పార్టీకి ఖమ్మం జిల్లాలో గణనీయమైన బలాన్ని చేకూర్చింది. ముఖ్యంగా, ఖమ్మం వంటి కీలక జిల్లాలో విపక్షాల బలాన్ని తగ్గించడంలో ఈ చేరిక దోహదపడింది.పార్టీ మారినప్పటికీ, పొంగులేటి జిల్లా రాజకీయాలను ప్రభావితం చేసే శక్తిగా తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఇతరుల మాదిరిగా పార్టీలో పూర్తిగా కలిసిపోకుండా, సొంత అస్తిత్వాన్ని కాపాడుకోవడం ఆయన పంథా.

**పార్టీలో అంతర్గత పోరాటం మరియు తిరుగుబాటు ధోరణి**

2018 ఎన్నికల తరువాత మరియు 2023 ఎన్నికలకు ముందు అధికార పార్టీలో తనకు మరియు తన అనుచరులకు తగిన ప్రాధాన్యత దక్కడం లేదనే అసంతృప్తితో బహిరంగంగా గళం విప్పడం.అధికార పార్టీలో ఉన్నా, ఆయన చేసిన విమర్శలు, నిర్వహించిన సమావేశాలు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించాయి. ఖమ్మం జిల్లాలో అధికార పార్టీకి వ్యతిరేకంగా బలమైన అంతర్గత ప్రతిపక్ష శక్తిగా ఆయన ఆవిర్భవించారు. ఇది ఆయన తిరుగులేని పంతాన్ని, రాజీ పడని తత్వాన్ని తెలియజేసింది. పార్టీ అధిష్టానం మాట కంటే, తన అనుచరుల ప్రయోజనాలే ముఖ్యమని ఆయన బలంగా నిరూపించారు. ఈ సంఘటన రాష్ట్రంలోని అనేక మంది అసంతృప్త నాయకులకు ఒక ప్రేరణగా నిలిచింది.

**పార్టీ నుంచి బయటకు రావడం మరియు కొత్త ప్రస్థానం**

2023 ఎన్నికలకు ముందు అధికార పార్టీతో తెగతెంపులు చేసుకుని, కాంగ్రెస్ రాజకీయ పార్టీలో చేరడం జరిగింది.ఈ నిర్ణయం ఖమ్మం జిల్లాలో ఎన్నికల సమీకరణాలను పూర్తిగా మార్చివేసింది. ఆయన అనుచరగణం పెద్ద సంఖ్యలో పార్టీతో పాటు తరలిరావడం వలన, అధికార పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది.ఈ చర్య రాష్ట్ర రాజకీయాల్లో ఆయనకున్న "గేమ్ చేంజర్"పాత్రను ధ్రువీకరించింది. ఆయన చేరిక ద్వారా ఆయా పార్టీలు ఖమ్మం జిల్లాలో అకస్మాత్తుగా బలపడటం జరిగింది. పొంగులేటి లేకుండా ఖమ్మం రాజకీయాలను శాసించడం కష్టమని అన్ని ప్రధాన పార్టీలకు అర్థమైంది. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజకీయ జీవితంలోని ఈ కీలక సంఘటనలు, ఆయన కేవలం ఒక సాధారణ రాజకీయ నాయకుడు కాదని, రాష్ట్ర రాజకీయాలను ఒక ప్రాంతీయ కేంద్రం (ఖమ్మం) నుంచి ప్రభావితం చేయగలిగే తిరుగులేని శక్తి అని స్పష్టం చేశాయి.

## భూమాయ

**మాయమైన అడవి:**

అటవీ శాఖ రికార్డుల ప్రకారం వారి దగ్గర ఉండాల్సిన భూమి 66 లక్షల ఎకరాలు. కానీ, 'ధరణి' పోర్టల్‌లో రికార్డైన అటవీ భూమి కేవలం 47 లక్షల ఎకరాలు. అంటే దాదాపు 19 లక్షల ఎకరాల అటవీ భూమి ధరణి లెక్కల్లో గల్లంతైంది. ఇది ఎవరి ఖాతాలోకి వెళ్ళింది?

**దేవుడి మాన్యం ఆవిరి**

ఎండోమెంట్ (దేవాదాయ) శాఖ రికార్డుల్లో 87,235 ఎకరాలు ఉండగా, ధరణిలో నమోదైంది మాత్రం కేవలం 49,000 ఎకరాలు. సుమారు 38 వేల ఎకరాల దేవుడి భూమి రికార్డుల్లో లేకుండా పోయింది.ధరణి కమిటీ ఇప్పటికి గుర్తించిన ప్రధాన సమస్యలు 123. ఇందులో "నిషేధిత జాబితా" పేరుతో రైతుల పట్టా భూములను లాక్ చేసి, ఆ తర్వాత కొందరి కోసం అన్‌లాక్ చేశారన్నది ప్రధాన ఆరోపణ.

**మియాపూర్ మహా కుంభకోణం**

హైదరాబాద్ నడిబొడ్డున ప్రభుత్వ భూమిని ఎలా మింగేశారో చెప్పడానికి 'మియాపూర్' ఒక క్లాసిక్ ఉదాహరణ.

మియాపూర్‌లో సర్వే నంబర్ 20, 28, 100, 101లలో ఉన్న 693 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులు రిజిస్టర్ చేయించుకున్నారు.దీని ప్రభుత్వ విలువ (ఎస్ ఆర్ వో) అప్పట్లోనే రూ. 587 కోట్లు కాగా, బహిరంగ మార్కెట్ విలువ రూ. 10,000 కోట్లకు పైమాటే.1958 నాటి ఒక దొంగ తీర్పు ప్రతిని సృష్టించి, సబ్-రిజిస్ట్రార్లతో కుమ్మక్కై ఈ భూమిని తమ పేరిట రాసుకున్నారు. దీనిపై హైకోర్టు స్టే విధించినా, ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోలేదన్నది విమర్శ.

**న్యాయమూర్తి పేరుతోనే ఫోర్జరీ**

భూమి కోసం మాఫియా ఎంతకైనా తెగిస్తుందనడానికి శంషాబాద్ ఉదంతం నిదర్శనం. ఇటీవల హైకోర్టు ఆదేశాలతో ఇది వెలుగులోకి వచ్చింది.శంషాబాద్ దాదాపు 180 ఎకరాల ఖరీదైన ప్రభుత్వ భూమిని (విలువ వందల కోట్లు) కాజేయడానికి కేటుగాళ్లు ఏకంగా కోర్టు ఆర్డర్‌నే ఫోర్జరీ చేశారు.జస్టిస్ ఎన్.డి. పట్నాయక్ అనే న్యాయమూర్తి ఇచ్చినట్లుగా 1988 నాటి ఒక ఆర్డర్ కాపీని సృష్టించారు. విచారణలో తేలిందేమిటంటే.. ఆ ఆర్డర్ ఇచ్చిన తేదీ నాటికి అసలు ఆయన జడ్జిగానే బాధ్యతలు స్వీకరించలేదు దీనిపై హైకోర్టు సీరియస్ అయి వెంటనే సిట్ దర్యాప్తుకు ఆదేశించింది.

**వట్టినాగులపల్లిలో 25,000 కోట్ల స్కామ్?**

హైదరాబాద్ ఐటీ కారిడార్‌కు ఆనుకుని ఉన్న వట్టినాగులపల్లిలో సుప్రీంకోర్టు స్టే ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్లు జరిగాయి. దాదాపు 25,000 కోట్ల రూపాయల విలువైన భూముల విషయంలో స్టేటస్ కో ఉండగా, ధరణి పోర్టల్‌ను అడ్డం పెట్టుకుని జూలై 2022 నుండి మార్చి 2023 మధ్యలో సుమారు 200 సేల్ డీడ్స్ (రిజిస్ట్రేషన్లు) జరిగాయని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఇది ప్రభుత్వ పెద్దల అండదండలు లేకుండా సాధ్యం కాదని ఆరోపణ.ఈ అక్రమాలను సరిదిద్దేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం లోపభూయిష్టంగా ఉన్న 'ధరణి' చట్టం స్థానంలో "తెలంగాణ భూ భారతి" పేరుతో కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది.గతంలో జరిగిన అసైన్డ్ భూముల సేకరణ, మరియు మియాపూర్ వంటి స్కామ్‌లపై విజిలెన్స్ విచారణలు వేగవంతం చేసింది.

# ఆన్‌లైన్ కంటెంట్‌పై బాధ్యత ఉండాల్సిందే:

సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేసే కంటెంట్‌కు ఎవరో ఒకరు తప్పనిసరిగా బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సొంతంగా ఛానల్ ప్రారంభించినంత మాత్రాన ఎవరికీ జవాబుదారీగా ఉండననుకోవడం సరికాదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియాకు సంబంధించిన ఓ వివాదంపై గురువారం విచారణ సందర్భంగా ఈ కీలక వ్యాఖ్యలు చేసింది.ఓ హాస్య కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తిని తల్లిదండ్రులు, శృంగారంపై అభ్యంతరకర ప్రశ్నలు అడిగిన ఘటనలో రణ్‌వీర్ వివాదాస్పదుడయ్యారు. ఈ కేసు విచారణకు రాగా, ధర్మాసనం పలు కీలక ప్రశ్నలు సంధించింది. "అసభ్యకరమైన కంటెంట్ అప్‌లోడ్ చేస్తే అది వైరల్ అవుతుంది, లక్షల మంది చూస్తారు. దీన్ని ఎలా నియంత్రిస్తారు? దేశ వ్యతిరేక కంటెంట్ పెట్టినప్పుడు దానికి సదరు క్రియేటర్ బాధ్యత వహిస్తారా?" అని కేంద్రాన్ని ప్రశ్నించింది.కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ, ఇది కేవలం అశ్లీలతకు సంబంధించిన అంశం కాదని, యూజర్లు సృష్టించే కంటెంట్‌లోని లోపాలను ఇది ఎత్తిచూపుతోందని అన్నారు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను వక్రీకరించకూడదని ఆయన పేర్కొన్నారు.వాదనలు విన్న ధర్మాసనం, ఆన్‌లైన్ కంటెంట్‌ను పర్యవేక్షించే వ్యవస్థ ఉన్నప్పటికీ ఇలాంటివి ఎందుకు జరుగుతున్నాయని కేంద్రాన్ని నిలదీసింది. సోషల్ మీడియాలో వినియోగదారులు సృష్టించే కంటెంట్‌ను నియంత్రించేందుకు సరైన నిబంధనలు రూపొందించాలని ఆదేశించింది. ఇందుకు కేంద్రానికి నాలుగు వారాల సమయం ఇచ్చింది.

# పవన్ కల్యాణ్‌వి తెలివితక్కువ మాటలు:

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన 'దిష్టి' వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల మధ్య రాజకీయ దుమారం రేపుతున్నాయి. కోనసీమ పచ్చదనానికి తెలంగాణ నేతల దిష్టి తగిలిందన్న పవన్ వ్యాఖ్యలపై తెలంగాణ మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్‌వి తెలివితక్కువ మాటలని, మెదడుకు పనిచెప్పకుండా మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు."మా దిష్టి వాళ్లకు తగలడం కాదు, ఇన్నేళ్లుగా వాళ్ల దిష్టే మా తెలంగాణకు, హైదరాబాద్‌కు తగిలింది" అని జగదీశ్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ప్రతిరోజూ వందలాది మంది ఏపీ నుంచే హైదరాబాద్‌కు వస్తున్నారని, అలాంటప్పుడు తమ దిష్టి ఎలా తగులుతుందని ఆయన ప్రశ్నించారు. ఒకవేళ దిష్టి తగులుతుందని అంత భయంగా ఉంటే, ఓ దిష్టిబొమ్మ పెట్టుకోవాలని, దాన్ని తామేమీ ఆపలేదని వ్యంగ్యంగా అన్నారు. "ఇంత తెలివిలేని వాళ్లు కూడా ఉప ముఖ్యమంత్రులు అవుతున్నారంటే ఆశ్చర్యంగా ఉంది" అంటూ జగదీశ్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు.బుధవారం కోనసీమ జిల్లా రాజోలులో 'పల్లె పండుగ 2.0' కార్యక్రమంలో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పచ్చని కోనసీమకు తెలంగాణ నాయకుల దిష్టి తగిలింది. ఇక్కడి కొబ్బరి చెట్ల పచ్చదనాన్ని చూసే బహుశా వారికి ప్రత్యేక రాష్ట్రం ఆలోచన వచ్చిందేమో" అని వ్యాఖ్యానించారు. నరుడి దిష్టికి రాయి కూడా పగిలిపోతుందని ఆయన పేర్కొన్నారు.పవన్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశం కాగా, జగదీశ్ రెడ్డి తాజా ప్రతిస్పందనతో రాజకీయ వేడి మరింత పెరిగింది. ఈ మాటల యుద్ధం రెండు రాష్ట్రాల మధ్య ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందోనని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది

# తర్లుపాడులో మార్కాపురం జిల్లా ఏర్పాటుపై ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

తర్లుపాడు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కోణిదెల పవన్ కళ్యాణ్ కు మార్కాపురం జిల్లా చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లా ఏర్పాటుకు కృషి చేసిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ తర్లుపాడు మండల కేంద్రంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మరియు ఉపముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, జిల్లా ఏర్పాటు పట్ల తమ సంతోషాన్ని, కృతజ్ఞతలను తెలియజేశారు.ఈ సందర్భంగా జనసేన మండల నాయకులు వెలుగు కాశీరావు మాట్లాడుతూ మార్కాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించడం వలన ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల నెరవేరిందని, ఈ నిర్ణయం ప్రాంత అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పాలన వికేంద్రికరణ ద్వారా పరిపాలన సౌలభ్యం సులభ తరం అవుతుందని జిల్లా కేంద్రం కూత దూరం లో ఉండటం వలన పరిపాలన కు ప్రజల కు సమస్యలు తెలుపెందుకు అందుబాటు లో ఉంటుందని జిల్లా వలన పశ్చిమ ప్రకాశం అభివృద్ధి తో పాటు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కూడా పెరిగి నిరుద్యోగ కొరత కూడా తగ్గుతుందని అన్నారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కూటమి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సొసైటీ చైర్మన్ వెలుగు క్రాంతి కుమార్,మార్కాపురం జనసేన వీర మహిళ సిద్ధం కృష్ణ వేణి, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు సురే సువర్ణ,టిడిపి మండల ఉపాధ్యక్షులు షేక్ ఖైరు, ఎస్ యం సి చైర్మన్ వెన్నా రాజా రామ్ రెడ్డి, తర్లుపాడు బూత్ కన్వీనర్ షేక్ ఖాసీం వలి, మాజీ కోప్షన్ షేక్ అఫ్రోజ్ జనసేన నాయకులు పఠాన్ కరీముల్లా,గంజరపల్లి మహేష్,కొండెబోయిన సునీల్, గుంటు మోషే, చీకటి శివకాశీ,టిడిపి నాయకులు బొప్పరాజు శ్రీనివాసులు, షేక్ బాషా,షేక్ బాదుల్ల,గుంటు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు







# వృత్తి విద్యలో రాణిస్తే బంగారు భవిష్యత్తు

కందుకూరు, వృత్తి విద్య శిక్షణలో భాగంగా

స్థానిక జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో 10వ తరగతి మరియు 9 వ తరగతి చదువుతున్న విద్యార్థులు స్థానిక గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు గురువారం స్థానిక పాలిటెక్నిక్ కళాశాలో సాంకేతిక విద్య పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందీ ఈ కార్యక్రమాన్ని వృత్తి విద్య ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి మరియు ప్రసాద్ నిర్వహిం చారు. పాలిటెక్నిక్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ షేక్. రియాజుద్దిన్ మాట్లాడుతూ సాంకేతిక విద్య సమాజానికీ ఉపాధి అవకాశాలు పెంచడం, ఆర్థికాభివృద్ధి సాధించడం, అనేక సమస్యలు పరిష్కారాలు కనుగోనటం వంటి అనేక రకాలుగా ఉపయోగపడుతుంది అని విద్యార్థులకు వివరించారు. విద్యతో పాటు వృత్తి విద్యలో కూడా రాణించాలని విద్యార్థులకు తెలిపారు. నేడు అన్ని రంగాలలో సాంకేతిక విజ్ఞానం ఉండాలి అని అన్నారు. వృత్తి విద్య ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఇందులో ఇంచార్జి హెడ్ మాస్టర్ గారు అయినా స్.మాధవ రెడ్డి గారు మరియు స్టాఫ్ సెక్యూరిటీ చిత్తరీ వెంకటేశ్వలు మరియు రాంబాబు మరియు సుధాకర్ తదితర ఉపాధ్యులు పాల్గొన్నారు




# జర్నలిస్ట్ బషీర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

కావలి,

కావలి పట్టణం జనతా పేటలో నివాసముంటున్న సీనియర్ జర్నలిస్ట్, ఆంధ్రప్రభ కావలి ఇంచార్జ్ ఎస్.కె. బషీర్ కుటుంబాన్ని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పరామర్శించారు. ఇటీవల బషీర్ తండ్రి ఖాదర్ భాష మృతి చెందడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసినఎమ్మెల్యే నివాసానికి వెళ్లిఖాదర్భాషకి నివాళులర్పించారు.కుటుంబసభ్యులు కన్నీటితో తల్లడిల్లుతున్న వేళ, వారిని ఓదార్చి, వారి బాధను పంచుకుంటూ ఎమ్మెల్యే ఎంతో ఆదరణగా మాట్లాడారు. "మీ కుటుంబం ఏ కష్టంలోనైనా నేను మీ పక్కనే ఉంటాను%ౌ% మీకు అవసరం అయితే ఎప్పుడైనా చెప్పండి" అని బషీర్ కుటుంబానికి ధైర్యం నిచ్చారు. ఖాదర్ భాష సేవలు, శ్రమ, కుటుంబంపై ఆయన చూపిన ప్రేమను స్మరించుకుంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలనిప్రార్థించారు..ఎమ్మెల్యే మాటలు విన్న బషీర్ కుటుంబసభ్యులు భావోద్వేగానికి గురై కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,స్థానిక వార్డు ప్రజలు పాల్గొని కుటుంబానికి అండగా నిలిచారు.



28 శుక్రవారం నవంబర్ 2025

# స్త్రీవాద స్వరం ఓల్గా

ఓల్గా తెలుగు సాహిత్యంలో పెనుమార్పులు సృష్టించి ప్రజలను చైతన్యపరిచే శక్తి కొందరికే ఉంటుంది. తన రచనలతో స్త్రీలోని ఆత్మ గౌరవాన్ని ధైర్యాన్ని పెంపొందించిన మహిళా శక్తి ఓల్గా. తెలుగు సాహిత్యంలో ఎనలేని కృషిచేసి స్త్రీవాద సాహిత్యానికి అద్యురాలిగా నిలిచింది. కథ,నవల,కవిత్వాలు,వ్యాసం,సినిమాలు,నృత్య నాటిక,విమర్శ లాంటి ఎన్నో రచనలు చేసిన ఏకైక రచయిత్రి ఓల్గా. ఈమె అసలు పేరు పోపూరి లలిత కుమారి. గుంటూరు జిల్లా,చుండూరు మండలం,యెడ్లపల్లి గ్రామంలో నవంబర్,27,1950 న జన్మించింది.తండ్రి వెంకట సుబ్బారావు తల్లి వెంకటసుబ్బమ్మ .ఓల్గా గారు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో తెలుగు సాహిత్యంలో ఎం ఎ తెలుగు చదివారు. ఆ తర్వాత వి ఎస్ ఆర్ కళాశాలలో తెలుగు ఉపాధ్యాయురాలుగా పనిచేశారు.

చలం,కొడవటిగంటి కుటుంబరావు రచన వల్ల ప్రభావితమై స్త్రీ చైతన్యాన్ని అంశముగా తీసుకొని రచనలు చేయడం ప్రారంభించారు స్త్రీవాద సాహిత్యంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొని మహిళల హక్కుల కోసం తనదైన శైలిలో వివాదస్పద రచనలు చేస్తూ ఎన్నో విమర్శలు అవమానాలు ఎదుర్కొంది. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ తన రచనల ద్వారా సమాజాన్ని బాల్యవివాహాలు, వితంతు వివాహం మూఢనమ్మకాల బారిన పడకుండా పాటుపడింది. విరసంలో సభ్యురాలుగా ఉంటూ మగవారితో సమానంగా లింగభేదం, అసమానత్వం అణచివేత లాంటి విషయాలపై ఆమె రచనల ద్వారా తిరుగుబాటు చేసింది.ఈమె కేవలం రచయిత్రి గానే కాకుండా కమ్యూనిస్టుగా వామపక్ష భావజాలంతో ఉండేది. స్త్రీ పురుష బేధం లేకుండా మేధస్సులో ఇద్దరూ సమానమని విషయాన్ని గుర్తించాలని అప్పుడున్న లింగభేదకులకు తెలియజేశారు. మూఢనమ్మకాల కాలంలో సంఘాల సహకారం తీసుకోకుండా రచనల ద్వారానే ప్రజల్లో అవగాహన కల్పించాలని అనుకున్నారు.స్త్రీవాదం అంటే పురుషాధిపత్యం అని పెడదారి పెట్టేవాళ్ళు ఉంటారు. స్త్రీవాదమంటే పురుషాధిపత్యం కాదని కాలరాస్తున్న స్త్రీ హక్కులను కాపాడటం అని ఆమె చెప్పారు. స్త్రీలు వంటింటి కుందేలు కాదని వాళ్ల లో జ్ఞానం,మేధస్సు,చేతనత్వం ఉంటుందని సమాజంలో వాళ్లకి చోటు ఉంటుందని సమాజంని బాగుపరచటంలో వాళ్ళకి భాగస్వామ్యం ఉంటుందని సమాజంలో చోటు కల్పించాలని ఆమె చేసిన రచనలకు ఎన్నో వివాదాస్పద చర్చలు లేవనెత్తాయి ఎన్నో అవమానాలు ఎన్నో విమర్శలు అయినప్పటికీ అన్నింటినీ తట్టుకొని ఆమె కలం స్త్రీవాదం కదం తొక్కింది స్త్రీ ఔన్నత్యాన్ని లోకమంతా చాటి చెప్తూ స్త్రీ ప్రగతికి నిచ్చెనలు వేసాయి ఆమె రచనలు.అవగాహన లేని అప్పటి సాంఘిక పరిస్థితులలో అర్థం చేసుకోవడం అంతకన్నా లేకుండా పోయింది.ఎదుటివారి ఆలోచనలను దృష్టిలో పట్టించుకోకుండా ప్రాచీన కవులు ఇష్టం వచ్చినట్టుగా వాళ్లకు ఎదురైన పరిస్థితులను మాత్రమే రాశారు కానీ సమాజాన్ని దృష్టిలో పెట్టుకొని కాదు అలాంటి కోవలోకి చెందుతాడు వేమన స్త్రీలను ఆధ్యాత్మిక రంగంలోకి వెళుతున్న పురుషులనూ ఆపే వాళ్ళు గాని చూశాడు కానీ స్త్రీ యొక్క మనస్తత్వాన్ని గ్రహించలేకపోయాడని ఓల్గా ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. మనం అనుకున్నదే నిజం కాదు వాస్తవ సత్యం మరొకటి ఉంటుందనే విషయాన్ని ఓల్గా గారు గ్రహించి సమాజంలో ఆమె యొక్క రచనతో వెల్లడించారు.స్త్రీని ప్రపంచంతో ముడి వేయడం స్త్రీవాదం అని ఆమె ఉద్దేశం కానీ పురుషాధిపత్యం కాదనీ అన్నారు.స్త్రీని ఒక వస్తువుగానే చూసే ధోరణిని మార్చాయి ఓల్గా గారి రచనలు.ఎంతో వ్యతిరేకతను ఎదుర్కొన్నప్పటికీ ఆమె సాహిత్యాన్ని ఆపకుండా నిరంతరం రచనలు చేస్తూ ప్రజల్ని చైతన్య పరుస్తూ ప్రజలకు జరుగుతున్న విషయాలపై అవగాహన కల్పిస్తూ నిత్యం శ్రమించారు.మగవారు రచనలు చేస్తే మేధోపరమైన ఆవరణ ఉంటుందని అదే స్త్రీలు రాస్తే వ్యక్తిగత ఆవరణ ఉంటుందని ఎన్నో చర్చలు జరుగుతాయని పేర్కొన్నారు. అయినప్పటికీ వెనకడుగు వేయకుండా ఆమె యొక్క రచన స్త్రీవాదం వైపు అడుగులు వేసింది ఆమె రచనల గళం స్త్రీల యొక్క అణచివేతను విప్పింది. ఓల్గా గారి రచనలు సమాజంపై మార్పును తేవడమే కాకుండా స్త్రీలపై అణచివేతను కూడా తగ్గించాయి ఎన్నో అశ్లీల,నీచపు రచనలు చేసిన వారు కూడా స్త్రీవాద కవిత్వాలు రాగానే వాళ్ల యొక్క రచనలకు అడ్డుకట్ట వేశారు. స్త్రీల శరీర భాగాలను వర్ణించి రాసేవారు ఉన్నారు వాళ్లని సమాజం నిందించట్లేదు వారి యొక్క శరీరాన్ని ఒక వస్తువుగా నీచంగా,అసభ్యంగా వాడుకుంటూ స్త్రీ భాగాలను నీచంగా చేస్తున్నారని సభ్యసమాజాన్ని కడిగి పరేసింది ఓల్గా. ప్రాచీన కాలంలో స్త్రీ యొక్క శరీరంపై భయంకరమైన రాతలు వ్యంగ్యంగా రాసిన పురుషుడిని మెచ్చుకుంటూ స్త్రీని మాత్రం రచనలు చేయగానే సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారనే మాట అంటున్నారు లింగ బేధం అనేది శరీరానికే కానీ మనసుకు కాదని సమానత్వం అనేది లింగ బేధంతో ముడిపెట్టకూడదనే విషయాన్ని తన రచనల ద్వారా సూటిగా,నిక్కచ్చిగా,వాస్తవికంగా చెప్పారు. స్త్రీ యొక్క భావోద్వేగాన్ని వాస్తవికతను ఆమె రచనల్లో ఇంకింప చేశారు ప్రతిపత్తి,ఆదర్శం వైపు ఆమె యొక్క గమనం సాగింది. ఓల్గా తెలుగు సాహితీ ప్రపంచంలోనే అఖండ నది ప్రవాహం అని గొల్లపూడి మారుతీ రావు గారు ప్రశంసించారు.స్త్రీ ఉద్యమానికి ప్రతికగా నిలిచిన ఓల్గా రచనలు ఎంతో ప్రఖ్యాతిగాంచినవి స్వేచ్ఛ ,స్త్రీ పురుష సంబంధాలపై, మహిళపై జరుగుతున్న అనేక దాడులు,హింసను తరతరాలుగా జరుగుతున్న అణచివేతను విప్పి చెబుతుంది. స్త్రీలపై జరిగిన పైశాచిక దాడుల గురించి ఎంతో ఉద్యమించారు స్త్రీని ఎప్పుడు ఆ దృష్టి కోణంతో చూడవద్దని వారికంటూ ఒక ఉనికి అస్తిత్వం ఉంటుందని తప్పుడు రాతలు రాసి వారి యొక్క గౌరవాన్ని భంగపరచకూడదని వాదించారు. ఎంతో మంది స్త్రీవాద రచయితలు ఈ హేళనలు అవమానాలకు గురయ్యారు. ఈ వంటింటి సామ్రాజ్యానికి మా అమ్మే రాణి అయినా చివరకు వంటింటి గిన్నెలన్నిటి పైన మా నాన్న పేరే ఉంటుంది, నీలి కవితలే రాస్తాము, సంకెళ్లు తెగుతున్న సంగీతం, లేబర్ రూమ్, పంజరాన్ని కాను పక్షిని కాను, నేను ఋతువునైన వేళ అంటూ ఎన్నో రచనలతో



కవయిత్రిలందరూ సమాజంలో జరుగుతున్న ఆకృత్యాలను చీల్చి చండాలారు.స్త్రీకి వేసిన బానిసత్వపు సంకెళ్ళని తెంచారు. స్త్రీల పై జరిగిన హింసపై ఉక్కు పాదం మోపారు. స్త్రీ కవిత్వం రాయడానికి రాజకీయ కథలు ప్రేరణగా నిలిచాయి.అస్మిత వంటి వర్క్ షాప్ లలో రచనలు చేస్తూ కార్యదర్శిగా ఉన్నారు.సహజ,ఆకాశంలో సగం,మానవి వంటి కథలు. ఆంగ్లం నుండి తెలుగు అనువాద రచనలు,సినిమాలు,సీరియల్స్, పురాణాలు ఆధారంగా సీత సూర్పనఖ వంటి రచనలు సృజనాత్మకతతో రాశారు ఎడిటెడ్ రచనలైన మాకు గోడలు లేవు,నీలి మేఘాలు వంటి అనేక రచనలు కవిత్వాలు రాసిన ఘనత ఓల్గా గారికి దక్కుతుంది. తెలుగు విశ్వవిద్యాలయం వారు ఉత్తమ స్త్రీ రచయిత్రి పురస్కారం ఇవ్వడం జరిగింది.ఈమె రాసిన కథలన్నీ ఓ ప్రభంజనమే తోడు అనే కథల సంపుటికి నంది అవార్డు లభించింది తోడు అనేది కేవలం పురుషుడికి ఎక్కువ అవసరమని పురుషుడు మరణించాక స్త్రీ ఎంతో స్వేచ్ఛగా తన తనకు నచ్చినట్టు స్వేచ్ఛతో ఉండగలదు. అదే భార్య మరణించిన పురుషుడు భార్య లేకపోతే తనకు సంబంధించిన పనులు చేసుకోలేడని రోజు సేవలు చేసే స్త్రీ తనకి అవసరమవుతుందని ఆ తోడు కథలలో ఎంతో కళ్ళకు కట్టినట్టు కథను రాయడం జరిగింది. అంతేకాకుండా విముక్త కథల సంపుటిని రాయడం జరిగింది ఈ విముక్త కథలకి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.స్వేచ్ఛ నవల ఆంధ్ర రాష్ట్రంలో ఓ విప్లవనే తీసుకొచ్చింది. ఎన్ని రచనలు చేసినప్పటికీ ఆమె యొక్క రచనలన్నీ స్త్రీ యొక్క హక్కులను గుర్తించడం, స్త్రీ అభివృద్ధి చెందడం అందుకుగాను ఆమె యొక్క రచనల్లో మాట్లాడలేని వారు మాట్లాడాలని మాట్లాడగలిగిన స్త్రీలందరూ బయటకు వచ్చి సమాజాన్ని ఎదుర్కోవాలన్నారు. ఎంత వ్యతిరేకత వచ్చినప్పటికీ ఆమె యొక్క రచనలు ప్రజల్లో వ్యాప్తి చెందడమే కాకుండా ఎంతో మార్పును కూడా సృష్టించాయి. ఆ మార్పే తెలుగు సాహిత్యంలో ఆమెకు ప్రత్యేక స్థానాన్ని సంపాదించి పెట్టింది. మానవతా విలువల్ని నేర్పే శక్తి కేవలం సాహిత్యానికి మాత్రమే ఉందని అది పుస్తకాలు చదవడంతో మాత్రమే సాధ్యపడుతుందని ఆమె ఎన్నో పుస్తక ప్రదర్శనలలో చెప్పడం జరిగింది .ఆమె రాసింది సాహిత్యం అయినప్పటికీ జరుగుతున్నది మాత్రం వాస్తవం.స్త్రీ ప్రసవానికి సెలవులు అని కూడా చట్టం రావడం మిగతా హక్కులు పొందటం జరిగింది. స్త్రీ వల్ల యుద్ధాలు జరిగాయంటారు కానీ స్త్రీకి అవమానం జరగడం వల్ల యుద్ధాలు జరిగాయని తెలుసుకోలేకపోతున్నారు. స్త్రీకి స్త్రీ ఏ శత్రువు అన్నమాటను నిజం చేస్తూ స్త్రీ జాతిని మరింత హేళన చేస్తున్నారు.స్త్రీని మరో మహిళ అర్థం చేసుకొని అనుకున్నది సాధించగలరని ధైర్యాన్నిస్తే ఆ మహిళ అన్ని రంగాలలో ముందుకెళ్లవచ్చు గొప్ప సమాజాన్ని నిర్మించవచ్చు. అనే వాస్తవాన్ని ఓల్గా నిరూపించి తెలుగు స్త్రీలందరిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించారు. పురుషాధిపత్యం స్త్రీ హింసలకి చరమగీతం పాడారు. ఓల్గా గారి రచన రానున్న తరాలకు స్త్రీ యొక్క స్వేచ్ఛకి,విముక్తికి,ఎదుగుదలకి గొప్ప మార్గదర్శకత్వం.

కాల్వ నిఖిత,
6309767894.





# గ్రామ పంచాయితీ ఎన్నికల్లో పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

## - పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అప్రమత్తతతో విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు సెట్ కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేశారు. ఎన్నికలు నిష్పాక్షపాతంగా నిర్వహణ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ పోలీస్ బాధ్యత అని అన్నారు. జిల్లాలో ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని, ఎన్నికలలో ఓటర్లను ప్రభావితం చేయడానికి అక్రమంగా డబ్బు , మద్యం లేదా ఇతర పదార్థాలు రాకుండా చెక్‌పోస్టుల వద్ద ఇతర శాఖల సమన్వయంతో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విజిబుల్ పోలిసింగ్, నాకబందీలు , ఆకస్మిక తనిఖీలు నిరంతరం జరగాలని తెలిపారు. ఎస్.హెచ్.ఓలు , వీ.పీ.వోలు ప్రతి గ్రామాన్ని సందర్శించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించడంతో పాటు గ్రామాల్లో పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాలని అన్నారు. సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు, ఇతరుల భావోద్వేగాలను దెబ్బతీసే విధమైన చర్యలపై ప్రత్యేక నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ప్రతీ సిబ్బంది ముందస్తు సమాచారం సేకరించాలని, అట్టి సమాచారం ఎప్పటి కప్పుడు తమ పై అధికారులకు తెలియజేయాలని అన్నారు. లాడ్జీలు, గెస్ట్ హౌసులు , కమ్యూనిటీ హాలులు , ఫంక్షన్ హాలుల్లో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ, అనుమానితుల కదలికలను పర్యవేక్షించాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన అంశాల్లో, రాజకీయ కార్యకలాపాల్లో పోలీస్ సిబ్బంది ఎలాంటి ప్రమేయం ఉండకూడదని హెచ్చరించారు. విధుల్లో నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘన చోటుచేసుకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో వివాదాస్పద కేసుల్లో, అలాగే ఇతర కేసుల్లో నమోదైన రౌడీషీటర్లను బైండోవర్ చేసి వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. నేటి నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ ప్రక్రియ సందర్భంగా నామినేషన్ కేంద్రాల వద్ద పకడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నామినేషన్ సమయంలో అనవసర గుమికూడేలా అనుమతించకూడదని, వాహనాలు అనుచరుల సంఖ్య నియమాల పరిధిలో ఉండేలా చూసుకోవాలని , కేంద్రం లోపల , బయట సీసీటీవీ పర్యవేక్షణ తప్పనిసరి చేయాలని స్పష్టం చేశారు. అభ్యర్థుల మధ్య ఘర్షణలు, వాగ్వాదాలు రాకుండా పోలీసులు ముందుగానే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సెట్ కాన్ఫరెన్స్‌లో పోలీస్ కమీషనర్ తో పాటు అదనపు డిసిపి బస్వా రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఎలక్షన్స్ సెల్ ఇన్స్పెక్టర్ వీరయ్య, ఐటీ కోర్ సిబ్బంది, సెట్ కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ ఆడుతున్న పొలిటికల్ డ్రామా

## -పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : 42 శాతం బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ ఆడుతున్న పొలిటికల్ డ్రామా అని, చదువుకునేటోళ్ళకు ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వని కాంగ్రెస్, బీసీలకు సర్పంచ్ పదవులకు రిజర్వేషన్లు ఇస్తదా అని పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి ప్రశ్నించారు. బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ అరవింద్ మాట్లాడుతూ ఆర్వోబీలకు పెండింగ్ లో ఉన్న 13.5 కోట్లు విడుదల చేసినందుకు మంత్రి భట్టికి పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి ధన్యవాదాలు తెలిపారు. ఆర్ ఓబి పనులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేయమని చెప్పామని, అర్సపల్లి ఆర్వోబి పనులకు రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ తొందరగా చేయించాలన్నారు.బోధన్ నియోజకవర్గంలో ఆర్వోబీ పెండింగ్ ఉందని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వీటిపై దృష్టి పెట్టాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని




చెప్పి 17 శాతమే రిజిస్ట్రేషన్లు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ దొంగనాటకం బయటపడిందన్నారు.ఆరు గ్యారంటీల అమలు రేవంత్ రెడ్డితో చేతకావడం లేదని, కేంద్ర నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తుందన్నారు. ఎంపిటీసీ జడ్పీటీసీ ఎన్నికలు ఎందుకు పెట్టడం లేదని, పార్టీ గుర్తుతో పోలింగ్ జరిగితే కాంగ్రెస్ ను ప్రజలు చీత్కరిస్తరని ఎన్నికలు పెట్టడం లేదని విమర్శించారు. ఓట్ల కోసమే మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల ప్రకటన చేస్తున్నారని ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి తదితరులున్నారు.



# ఘనంగా తుర్కయంజాల్ కమిషనర్ ఉద్యోగ విరమణ.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిషనర్ కందుల అమరేందర్ రెడ్డి ఉద్యోగ విరమణ మహోత్సవం గురువారం తొర్రూరు ప్రభుత్వ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. గత 32 సంవత్సరాలుగా పంచాయతీరాజ్ శాఖ, మున్సిపల్ శాఖ యందు విధి నిర్వహణను అంకిత భావంతో పనిచేసే ఉన్నతాధికారుల మన్ననలను, కిందిస్థాయి సిబ్బంది ఆదరాభిమానాలను పొంది, పలుమార్లు ఉత్తమ అవార్డు పొందిన స్నేహశీలి మృదుస్వభావి అమరేందర్ రెడ్డి కి తుర్కయంజాల్ మున్సిపాలిటీ సిబ్బంది ఘనంగా ఉద్యోగ విరమణ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు అమరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు చీరలు, దుస్తువులు పంపిణీ చేశారు.

# స్నేహ సొసైటీలో ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ వార్షికోత్సవ వేడుకలు

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

నిజామాబాద్ నగరంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ వారి దివ్యాంగుల పాఠశాలలో ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ 56వ వార్షికోత్సవాన్ని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ ఏరిస్ కంపెనీ 1969 సంవత్సరంలో ముంబైలో స్థాపించబడి ప్రస్తుతం 12రాష్ట్రాల్లో పనిచేస్తుందని అదేవిధంగా నిజామాబాద్ లో కూడా పనిచేస్తున్నామని అన్నారు. ఏరిస్ కంపెనీ వార్షికోత్సవ సందర్భంగా దేశవ్యాప్తంగా వృద్ధులకు, అనాథలకు, దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. అందులో భాగంగానే స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాలలో దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. వయోజన మానసిక వికలాంగులకు, వృత్తి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయటంలో తమ సహకారాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య, అంధుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి,మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ పి. రాజేశ్వరి, ఎస్బిఐ బ్యాంక్ రిప్రజెంటేటివ్ చంద్రశేఖర్, సాయిలు ఏరీస్ కంపెనీ ఆఫీసర్, సురేష్ ఏరీస్ కంపెనీ డీలర్, వెంకటరెడ్డి ఆర్గానిక్ సేద్యం చేస్తున్న రైతు మానసిక వికలాంగులు, అంధ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడుపరాదు

### - పోలీసు కమిషనర్ సాయిచైతన్య

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదు, వాహనదారులు తమ హనాలకు సంబంధించి పత్రాలను సక్రమంగా ఉంచుకోవాలని పోలీసు కమిషనర్ సాయిచైతన్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.



నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య ఆదేశానుసారంగా నిజామాబాద్,ఆర్మూర్,బోధన్ డివిజన్లు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో వాహనాదారులు మద్యం త్రాగి వాహనాలునడుపడం వలన 34 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించారు. ఇందులో భాగంగా నిజామాబాద్, ఆర్మూర్,బోధన్ డివిజన్ లు,ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ పరిధిలలో పలు పోలీస్ స్టేషన్ల వారిగా పట్టుబడిన వారికి సంబంధింత పోలీస్ స్టేషన్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి వారికి గురువారం జిల్లా మార్నింగ్ కోర్టులో హాజరు పర్చగా వారికి జడ్జి నూర్జహాన్ బేగం 34 మందికి 3,35,000 జరిమానా విధించినట్లు సీపీ వెల్లడించారు.

## వైభవంగా చెఫ్ మేట్స్ ఫైన్ డౌన్ ప్రారంభోత్సవం.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-



రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని టిసిఎస్ వద్దగల చెఫ్ మేట్స్ రెండవ బ్రాంచ్ ప్రారంభోత్సవం గురువారం వైభవంగా వేద పండితుల మంత్రాలచే పూజా కార్యక్రమంతో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదిభట్ల మాజీ మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పల్లె గోపాల్ గౌడ్ లు హాజరై రుబ్బెన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కోరే జంగయ్య, మాజీ కౌన్సిలర్ నీళ్ల హరిదాస్ గౌడ్, టేకుల కమలాకర్ రెడ్డి, చెఫ్ మేట్స్ ఫైన్ డౌన్ నిర్వాహకులు జెక్క కిరణ్ రెడ్డి, జక్క సంతోష్ రెడ్డి, జక్క కిరణ్ కుమార్ రెడ్డి, చింతపల్లి వినయ్ రెడ్డి, కళ్లు సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖో ఖో విజేత భీమవరం



అక్షర విజేత ఎర్రుపాలెం:

ఎర్రుపాలెం మండలం భీమవరం వివిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పథకాల మోత మోగిస్తూ జిల్లా స్థాయి జూనియర్ ఖో ఖో విభాగం నుంచి ప్రథమ స్థానములోకప్పు కైవసం చేసుకుని తిరిగి వచ్చిన విద్యార్థులను గురువారం పాఠశాల ఇన్చార్జి ఎం జ్యోతి వారిని అభినందించారు. అక్టోబర్ 15 ,16 తేదీల్లో మండల స్థాయి జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించి అదే ప్రతిభ అదే ఉత్సాహంతో జిల్లా స్థాయిలో కూడా తిరుగులేని ఆధిపత్యం చెలాయించి ప్రాంతం ఏదైనా జిల్లా ఏదైనా తమకు ఎదురేలేదని నిరూపించి జిల్లా స్థాయిలో కూడా జూనియర్ ఖో ఖో విభాగం నుంచి ప్రథమ బహుమతి సాధించుకొచ్చారని, ఈ ఘనతంత వ్యాయామం ఉపాధ్యాయులు నరాల సాంబశివరెడ్డికి చెందుతుందని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో సత్తా చాటిన తమ ఆణిముత్యాలు శీలం శ్రావణి, తలపురెడ్డి లక్ష్మి,సంజన,పమ్మి సుస్మిత, బొగ్గుల ప్రత్యూష, వేమిరెడ్డి మౌనిక లను పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినంద సభలో వారికి పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు



## కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది ఎన్నికలు వాయిదా వేయాలి....



అక్షర విజేత దేవరకొండ రూరల్

సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రిజర్వేషన్లను అమలు చేయకుండా 50% రిజర్వేషన్లు 46 జీవోను విడుదల చేసి రిజర్వేషన్లు తగ్గించే ప్రయత్నం చేసింది.చెప్పేది ఒకటి చేసేది ఒకటి బీసీలకు అన్యాయం చేస్తూ ముందుకు వెళ్తే ప్రజాక్షేత్రంలో బీసీల నుంచి ముప్పు తప్పదని తక్షణమే జీవో నెంబర్ 46 ను రద్దు చేస్తూ చట్టబద్ధంగా 42% రిజర్వేషన్ ప్రకటించి ఎన్నికలు జరపాలి అన్నారు ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు,పున్న వెంకటేశ్వర్లు,కూరెళ్ళ కృష్ణ చారి,గణేష్,అప్పం వీరయ్య,భీమగొని శివ గౌడ్, గడ్డం బిక్షమయ్య ,రెడ్డి యాదయ్య, పున్న బిక్షమయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా విచ్చేసిన డిఎస్పి శ్రీనివాసరావు కు ఘన సన్మానం...



అక్షర విజేత దేవరకొండ రూరల్

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా దేవరకొండకు చేసిన డిఎస్పి శ్రీనివాస్ రావు జాతీయ బీసీ సంక్షేమ సంఘం సభ్యులు కలిసి డిఎస్పి కార్యాలయంలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు శాలువాతో సత్కరించి పూల మొక్కను బహుకరించారు ఎంతో గర్వకారణం అని కొనియాడారు మా సహకారం మా మద్దతు ఉంటుందని కోరారు మీ సహాయ సహకారాలు సమాజానికి ఎంతో అవసరమని కొనియాడారు సన్మానించిన వారిలో సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ రెడ్డి కోటేశ్వరరావు,అప్పం వీరయ్య, డాక్టర్ బాషా నాయక్, గడ్డం బిక్షమయ్య, పాలకూరల మారయ్య, ఇంద్రకంటి వీరయ్య గౌడ్ ,బొమ్మిడి వెంకటయ్య,
శేఖర్తదితరులు పాల్గొన్నారు రాములు,కుంభం బాలచందర్, గిరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన పోలీస్ కమిషనర్





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025లో భాగంగా మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ లను గురువారం నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బినోల గ్రామ పంచాయతీ లో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రం ను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ ప్రక్రియను గురించి తెలుసుకొని పోలీస్ సిబ్బంది కి నామినేషన్ సెంటర్ దగ్గరలో 100 మీ.ల లోపు నిషేధిత ఉత్తర్వులు అమలులో ఉంటాయని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో నవీపేట్ ఎస్సైలు తిరుపతి యాదగిరి గౌడ్, ప్రొసీడింగ్ ఆఫీసర్ కె.అనిత, సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగుల పిల్లలను దత్తత తీసుకోవడానికి తల్లిదండ్రులు ముందుకు రావాలి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జనరల్ పిల్లలతో పాటు స్పెషల్ నీడ్ పిల్లలు కూడా అమ్మానాన్నల ఆవశ్యకత ఉంటుందని వారికి ప్రేమ ఆప్యాయత అవసరమని, వారిని వైకల్యం పేరుతో దూరం పెట్టకూడదని దత్తత తీసుకొని వారి జీవితాలను వెలుగులు నింపాలని




జిల్లా సంక్షేమ అధికారి ఎస్.కె రసూల్ బి కోరారు. మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో స్థానిక వంశీ ఇంటర్నేషనల్ హోటల్లో పిల్లల దత్తత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారి ఎస్.కె రసూల్ బి హాజరై మాట్లాడుతూ జువెనైల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని కోరారు. దివ్యాంగుల పిల్లలను దత్తత తీసుకోవడానికి తల్లిదండ్రులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి చైతన్యకుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో దత్తత ప్రక్రియపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం స్పెషల్ నీడ్ చిల్డ్రన్ అడాప్షన్ అనే థీమ్ ఎంచుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం దత్తత తీసుకున్న తల్లిదండ్రుల యొక్క అనుభవాలు పంచుకోవడం జరిగింది. పిల్లలు లేని ప్రోస్పెక్టివ్ అడాప్ట్ పేరెంట్స్ దత్తత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిడిపివోలు సౌందర్య, జ్యోతి, శిశు గృహ మేనేజర్ అనిత, అనిల్, డిసిపియు సిబ్బంది, దత్తత కోరుకునే తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి విద్య ద్వారానే ఉపాధి

### - జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమార్





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

ఇంటర్ విద్యా వ్యవస్థలో వృత్తి విద్య కోర్సుల ద్వారా విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్ లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను త్వరగా పొంది జీవితంలో స్థిరపడుతున్నారని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ అన్నారు. గురువారం నిజామాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వృత్తి విద్యా కోర్సుల అభ్యసిస్తున్న విద్యార్థినులు, మాక్లూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు వృత్తి నైపుణ్య శిక్షణ పొందుతున్న కేంద్రాలను సందర్శించారు. విద్యార్థులు తమ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోడానికి ఆన్ ది జాబ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ రెండు నెలలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి సూచించారు. బాలికల కళాశాల మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్, మెడికల్ లాబ్ టెక్నీషియన్ విద్యార్థినులు ప్రభుత్వ ఆస్పత్రిలో పొందుతున్న శిక్షణ, వారు చేస్తున్న సేవలను ఇంటర్ విద్యా అధికారి స్వయంగా పరిశీలించారు. విద్యార్థినులు అధ్యాపకులు, ఆస్పత్రి సిబ్బంది ఇస్తున్న శిక్షణను శ్రద్ధగా వింటూ శిక్షణ పూర్తి చేయాలని ఆదేశించారు. బాలుర కళాశాల కంప్యూటర్ కోర్స్ విద్యార్థులు పొందుతున్న శిక్షణ ను పర్యవేక్షించారు. నిర్లక్ష్యం గా వ్యవహరించకుండా విద్యార్థులు తమ వృత్తి నైపుణ్య శిక్షణ సమర్ధవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బుద్దిరాజ్, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఖాలీక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా బాల్యమిత్రులు.

### 56 వేల రూపాయల ఆర్థిక సహాయం.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-



యాచారం మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన గోలి వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న విషయం తెలుసుకున్న బాల్య స్నేహితులు గురువారం కుటుంబ సభ్యులను పరామర్శించి పరామర్శించి 56 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా తమ స్నేహితులలో ఒకరైన వెంకటేష్ చనిపోవడం తమను ఎంతో కలచివేసిందని అన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాల్య స్నేహితులు, మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అరుణ్ ఐస్క్రీమ్ అద్భుతమైన ఐస్క్రీమ్ డోనట్‌ల ప్రారంభం

### - ఐస్క్రీమ్ కోరికలకుఆనందానికి సౌకర్యం, చల్లదనల పరిపూర్ణ కలయిక

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : అరుణ్ ఐస్క్రీమ్స్, నిజమైన పాలు క్రీమ్‌తో తయారు చేసిన ఐస్క్రీంల శ్రేణికి పేరుగాంచిన కాసాటా స్లైస్, ఐకోన్, ఐబార్,స్పైరల్,బైట్స్, బాల్ ఐస్క్రీం, ఐస్క్రీం శాండ్‌విచ్,పుషప్ కాటన్ క్యాండీ వంటి ఐకానిక్ ఉత్పత్తులతో పాటు,దాని ప్రియమైన విందుల శ్రేణికి కొత్త చేరికగా అరుణ్ ఐస్క్రీమ్ డోనట్ ను పరిచయం చేసింది. ఈ తాజా ఆవిష్కరణ ఐస్క్రీమ్‌ల ప్రపంచానికి ఉత్సాహభరితమైన కొత్త మలుపును అందిస్తోంది. గురువారం అరుణ్ ఐస్ క్రీమ్ కంపెనీ నిర్వాహకులు విడుదల చేసినా ఓ ప్రకటనలో తమ అరుణ్ ఉత్పాదకల గురించి తెలియజేశారు. రిఫ్రెష్‌గా, ఉల్లాసభరితంగా, పూర్తిగా ఆస్వాదించదగినదాన్ని కోరుకునే వినియోగదారులను ఆకర్షించేందుకు రూపొందించిన ఈ చిన్న బైట్-సైజు ఆనందం సరదా ,రుచికరమైన అనుభూతిని కలిపి అందిస్తుంది. అరుణ్ ఐస్క్రీమ్స్ నుండి ఇటీవలి ప్రయోగం అన్ని వయసుల వారిని ఆకర్షించే క్లాసిక్ ట్రీట్స్‌ను పునఃరూపకల్పన చేయడం జరిగిందనారు. కొత్త క్రాఫ్టింగ్ అనుభవాలను అందించడంలో నిబద్ధంగా ఉంది. దాని ధోరణి-ఆధారిత ఆవిష్కరణ, స్థిరమైన నాణ్యతతో, ఈ బ్రాండ్ తరతరాల కుటుంబాలను సంతోషపరచడంలో, యువ ప్రేక్షకులతో లోతుగా కనెక్ట్ అవ్వడంలో నిబద్ధతగా కొనసాగుతోందన్నారు. కీలక ప్రాంతాల్లో నిర్వహించిన మార్కెట్ ట్రయల్స్‌లో వినియోగదారుల నుంచి అఖండమైన సానుకూల స్పందన లభించింది. వారు ఐస్క్రీం డోనట్ యొక్క ప్రత్యేక రుచి కలయిక, క్రీమీ టెక్స్చర్, ఆకర్షణీయమైన ప్రదర్శనను ఎక్కువగా ప్రశంసించారు. సరైన



మోతాదులో కలపబడి తయారు చేయబడిన, ఆకట్టుకునే రుచిగా గొప్ప ఆనందాన్ని ఇచ్చే అరుణ్ ఐస్ క్రీమ్ డోనట్ ఎప్పుడైనా తినదగిన పరిపూర్ణ ట్రీట్, పార్టీలు, కుటుంబ సమావేశాలు లేదా వారాంతపు కోరికలను సరదాగా, కొత్త రూపంలో తీర్చడానికి ఉత్తమమైందని కంపెనీ నిర్వాహకులు తెలిపారు. రూ.10 ధరకు అరుణ్ ఐస్ క్రీమ్ డోనట్స్ బెల్జియన్ చాక్లెట్ , కుకీ ఎన్ క్రీమ్ వేరియంట్లలో రుచులలో అన్ని హెచ్ ఏ పి డైలీ , అరుణ్ ఐస్ క్రీమ్ రిటైల్ అవుట్‌లెట్‌లలో లభిస్తాయన్నారు.

# ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

## పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

## ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడి





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మూడు విడతల్లో జరగనున్న పోలింగ్ లో ప్రతి ఓటరు పాలుపంచుకుని స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని నిజామాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. జిల్లాలో 31 మండలాల పరిధిలో 545 గ్రామ పంచాయతీలు, 5022 వార్డు స్థానాలకు మూడు దశలలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్ తో కలిసి కలెక్టర్ గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి వివరాలను వెల్లడించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. మొదటి విడతలో బోధన్ డివిజన్ లోని 10 మండలాలైన బోధన్, చందూర్, కోటగిరి, మోస్రా, పోతంగల్, రెంజల్, రుద్రూర్, సాలూర, వర్ని, ఎడపల్లితో పాటు నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ లోని నవీపేట మండలం పరిధిలో గల 184 సర్పంచ్, 1642 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయని, గురువారం నుండి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని తెలిపారు. రెండవ విడతలో నిజామాబాద్ డివిజన్ లోని దర్పల్లి, డిచ్పల్లి, ఇందల్వాయి, మాక్లూర్, మోపాల్, నిజామాబాద్, సిరికొండతో పాటు ఆర్మూర్ రెవెన్యూ డివిజన్లోని జక్రాన్పల్లి మండలాల పరిధిలో గల 196 గ్రామ పంచాయతీలు, 1760 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని అన్నారు. మూడవ విడతలో ఆర్మూర్ డివిజన్ లోని ఆలూర్, ఆర్మూర్, బాల్కొండ, భీంగల్, డొంకేశ్వర్, కమ్మర్పల్లి, మెండోరా, మోర్తాడ్, ముప్కాల్, నందిపేట్, వేల్పూర్, ఏర్గట్ల మండలాల పరిధిలోని 165 గ్రామ పంచాయతీలు, 1620 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలింగ్ నిర్వహణ కోసం మూడు డివిజన్లలో మొత్తం 5053 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఇప్పటికే 28 మండలాలకు 5287 బ్యాలెట్ బాక్సులు పంపిణీ పూర్తి చేశామని, భీంగల్, డొంకేశ్వర్, నందిపేట మండలాలకు మొదటి విడత ఎన్నికలు ముగిసిన మీదట బ్యాలెట్ బాక్సులు పంపిస్తామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ సామాగ్రి అన్ని ప్రాంతాలకు చేర్చేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఎన్నికల సిబ్బందికి ఇప్పటికే శిక్షణ పూర్తి చేశామని, మరోమారు పునఃశ్చరణ చేసుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. జిల్లాలో 3,96,778 మంది పురుష ఓటర్లు, 4,54,621 మంది మహిళా ఓటర్లు, ఇతర కేటగిరీలో 18 మంది మొత్తం 8,51,417 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటు వేయాలని, ప్రజాస్వామ్య ప్రాధాన్యతను చాటిచెప్పాలని సూచించారు. పోలింగ్ శాతం పెంపొందించేందుకు ఇప్పటికే అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ప్రచార, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఓటరు సమాచార స్లిప్పులను బీ.ఎల్.ఓల నేతృత్వంలో సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ పోలింగ్ కు ముందు పంపిణీ చేస్తారని చెప్పారు. జిల్లాలో 102 జోన్లను ఏర్పాటు చేస్తూ 111 మంది జోనల్ అధికారులను నియమించామన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు భద్రత, ఇతర ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వెబ్ క్యాస్టింగ్ కు అవకాశం లేని పోలింగ్ సెంటర్లలో సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరుగుతుందని, 197 మంది మైక్రో అబ్జర్వర్లను నియమిస్తున్నామని అన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏదైనా సమాచారం తెలుసుకునేందుకు, ఫిర్యాదు చేసేందుకు వీలుగా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘంచే నియమితులైన ఎన్నికల సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులు కూడా జిల్లాకు చేరుకోవడం జరిగిందని, ఎన్నికల నిర్వహణ తీరును అబ్జర్వర్లు నిశితంగా పరిశీలన జరుపుతారని అన్నారు. ప్రలోభాలకు ఆస్కారం లేకుండా నిఘాను ముమ్మరం చేయించామని, ప్రతి మండలానికి ఎఫ్.ఎస్.టీ బృందాలతో పాటు, జిల్లాలో ఎస్.ఎస్.టీ నిఘా బృందాలను నియమించామని కలెక్టర్ తెలిపారు. ఎలాంటి ఉల్లంఘనలకు తావు లేకుండా ఎన్నికల నియమావళి పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. కాగా, ఏకగ్రీవ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం నుండి మార్గదర్శకాలు రావాల్సి ఉందని, అయితే ఎవరు కూడా ఏకగ్రీవాల కోసం బలవంతపు విధానాలను అవలంభించరాదని కలెక్టర్ సూచించారు. అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేలా అన్ని వర్గాల వారు జిల్లా యంత్రాంగానికి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. విలేకరుల సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్



అక్షర విజేత గజ్వేల్ :
జగదేవ పూర్ మండలకేంద్రంలోని గ్రామపంచాయతిలో నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హైమావతిక్షేత్రస్థాయిలో పరిశీలించారు. జగదేవపూర్ క్లస్టర్ లో జగదేవ్ పూర్, పిర్లపల్లి, ధర్మారం, గ్రామాల నామినేషన్ స్వీకరిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కి తెలిపారు.
జగదేవపూర్ మండలంలోని గ్రామపంచాయతి . గొల్లపల్లి క్లస్టర్ లో గొల్లపల్లి, కొండాపూర్, దౌలాపూర్ గ్రామాల నామినేషన్ స్వీకరిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కి తెలిపారు. ఈ నామినేషన్ ప్రక్రియను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....
స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం గ్రామపంచాయతీ ఎన్నికలకు ఈనెల 25 సాయంత్రం షెడ్యూల్ ప్రకటన చేసింది. మన జిల్లాలో 3 విడతల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతాయి. మొదటి విడతలో దౌల్తాబాద్, రాయపోల్, మార్కుక్, ములుగు, గజ్వేల్, జగదేవ్ పూర్, వర్గల్ మండలాలలో 163 గ్రామపంచాయతీ లు 1432 వార్డులకు 44 క్లస్టర్ లలో నామినేషన్లు స్వీకరించడం జరుగుతుంది. స్టేజి 1 స్టేజి 2 అధికారులను ఎంపిక చేసి వారికి శిక్షణ అందించడం జరిగిందని నామినేషన్లు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించడం జరుగుతుంది. నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు మరో ఇద్దరిని మాత్రమే లోపలికి అనుమతి 3రోజుల పాటు మొదటి నామినేషన్ స్వీకరించడం జరుగుతుంది. నామినేషన్ ప్రక్రియకు ఆయా మండల ఎంపిడిఓ లు ఎల్లపుడు అప్రమత్తంగా ఉండాలని ఆయా క్లస్టర్ లలో అన్ని సౌకర్యాలు అందించామని తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతిదీ క్లుప్తంగా తనికి చేశాకే స్లిప్ అందజేయాలని స్టేజ్ 1, 2 అర్ఓ లను ఆదేశించారు. నామినేషన్ అభ్యర్థులకు సహాయం కోసం అన్ని క్లస్టర్ లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశాం. క్లస్టర్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో మార్కింగ్ చేసి ముగ్గురిని మాత్రమే నామినేషన్ కేంద్రంలోకి అనుమతించాలని క్లస్టర్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు గట్టి బందోబస్తు నిర్వహించాలని తెలిపారు.కలెక్టర్ వెంట ఆయా మండల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## తొలి రోజు ఎనిమిది మంది సర్పంచుల నామినేషన్ల స్వీకరణ..



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
పంచాయతీ ఎన్నికల సందర్భంగా తొలిరోజు పెద్ద శంకరంపేట మండలంలో గురువారం సాయంత్రం వరకు 8 మంది సర్పంచ్ స్థానాలకు అభ్యర్థులు నామినేషన్లు దరఖాస్తు చేసినట్లు పేట ఎంపీడీవో షాకీర్ అలీ తెలిపారు.. మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట్.. కోలపల్లి.. రామోజీ పల్లి... మూసాపేట్ ఉత్తరూర్ . టెన్కటి గ్రామాలకు ఒక్కొక్క దరఖాస్తు చొప్పున ఈరోజు పల్లి సర్పంచ్ స్థానానికి రెండు నామినేషన్లు వచ్చాయని ఆయన వివరించారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ ఆరే రమేష్ ఎంపీ ఓ క్రాంతి కుమార్ ఎన్నికల అధికారులు తదితరులు ఉన్నారు..

## జర్నలిస్ట్ కాలనీ వద్ద అభయాంజనేయ స్వామి విగ్రహావిష్కరణ.



అక్షర విజేత ఎర్రుపాలెం:
మండల కేంద్రమైన ఎర్రుపాలెంలోని స్థానిక జర్నలిస్టుల కాలనీ వద్ద శ్రీ అభయ ఆంజనేయస్వామి విగ్రహాన్ని గురువారం ఎర్రుపాలెం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆంజనేయస్వామి విగ్రహానికి ఉదయం నుండి పురోహితులు కొత్తూరు సీతయ్య శాస్త్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు,గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో ఈ విగ్రహ ప్రతిష్ట పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.విగ్రహ దాత యరమల పూర్ణచంద్రారెడ్డిని మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో , మదిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,చావా రామకృష్ణ బొగ్గుల గోవర్ధన రెడ్డి,కంచర్ల వెంకట నరసయ్య, కడియం శ్రీనివాసరావు ఎస్ కే ఇస్మాయిల్,మల్లెల లక్ష్మణరావు,గూడూరు వెంకటేశ్వర రెడ్డి,దివ్వెల వీరయ్య,నూతక్కి నరసింహారావు,శీలం కవిత,దేవరకొండ శ్రీను, రాజీవ్ గాంధీ, తదితరులు పాల్గొన్నారు

## వరదరాజపురం సర్పంచ్ అంతని నర్సింలు నామినేషన్ దాఖలు



అక్షర విజేత గజ్వేల్:
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం వరదరాజపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అంతని నర్సింలు ఎర్రవల్లి గ్రామపంచాయతీ కార్యాలయం లో ఎన్నికల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు వారితో పాటు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు లక్కాకుల నరేశ్,తాజా మాజీ సర్పంచ్ ప్రవీణ్ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## శివార్ వెంకటాపూర్ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా తుమ్మల కనకయ్య నామినేషన్ దాఖలు

అక్షర విజేత గజ్వేల్ :
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ ఎస్ పార్టీ బలపరిచిన తుమ్మల కనకయ్య ముదిరాజ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలతోమహిళలతో పెద్ద ఎత్తున శివార్ వెంకటాపూర్ నుండి ర్యాలీతో బయలు దేరి దామరకుంట గ్రామపంచాయతీ కార్యాలయం లో ఎన్నికల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

## బహుజన్ సమాజ్ పార్టీ నూతన అధ్యక్షుడిగా గుండె శ్రీనివాస్.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ చేతుల మీదుగా ఇబ్రహీంపట్నం నూతన అధ్యక్షుడిగా గుండె శ్రీనివాస్ ను బుధవారం ఎన్నుకున్నారు. ఇన్చార్జులుగా వంగల కృష్ణ ప్రసాద్, బంగారుగళ్ల మహేందర్ ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గుండె శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ ఆదేశాలకు కట్టుబడి ఉంటూ బహుజన సమాజాన్ని సమాజాన్ని ముందు తీసుకెళ్తూ మహనీయుల బాటలో నడుస్తానని అలాగే కుమారి మాయావతి అడుగు జాడలో నడుస్తా అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రహీం శేఖర్, కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి పల్నాటి రాములు మరో ఇంచార్జ్ రవికుమార్ ముదిరాజు జిల్లా కార్యదర్శి గ్యార మల్లేష్, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎంజల్ ప్రహ్లాద్, సీనియర్ లీడర్ మహేష్, కొండు రఘుపతి, మున్సిపాలిటీ అధ్యక్షుడు మంద రాజు, లావణ్య, ఈశ్వర్, బాబు, వద్దిగళ్ల బాబు, గోరేటి కుమార్ పాల్గొన్నారు.

## తొలి రోజు ఎనిమిది మంది సర్పంచులు నామినేషన్ల స్వీకరణ



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
పంచాయతీ ఎన్నికల సందర్భంగా తొలిరోజు పెద్ద శంకరంపేట మండలంలో గురువారం సాయంత్రం వరకు 8 మంది సర్పంచ్ స్థానాలకు అభ్యర్థులు నామినేషన్లు దరఖాస్తు చేసినట్లు పేట ఎంపీడీవో షాకీర్ అలీ తెలిపారు.. మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట్.. కోలపల్లి.. రామోజీ పల్లి... మూసాపేట్, ఉత్తులూర్. టెన్కటి గ్రామాలకు ఒక్కొక్క దరఖాస్తు చొప్పున విరోజ్ పల్లి సర్పంచ్ స్థానానికి రెండు నామినేషన్లు వచ్చాయని ఆయన వివరించారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఆరే రమేష్, ఎం పీ ఓ క్రాంతి కుమార్ ఎన్నికల అధికారులు తదితరులు ఉన్నారు..

అక్షర విజేత






# మర్కూక్ మండలంలో సర్పంచ్, వార్డు మెంబర్ నామినేషన్ల స్వీకరణ

అక్షర విజేత గజ్వేల్:
గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన సందర్భంగా మర్కుక్ మండలంలో మొదటి రోజు గురువారం ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు సర్పంచ్ మరియు వార్డు మెంబర్ అభ్యర్థుల నామినేషన్లు స్వీకరించారు.నామినేషన్ల స్వీకరణ అధికారులు తెలిపిన విధంగా నాలుగు క్లస్టర్లలో రిటర్నింగ్ ఆఫీసర్లలు తీసుకున్న నామినేషన్ లు
క్లస్టర్ -1లో మర్కుక్ గ్రామపంచాయతీ కార్యాలయంలో
చేబర్తి సర్పంచ్ 1,క్లస్టర్ -2
పాములపర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో
వార్డు మెంబర్1,పాతూర్ సర్పంచ్ 3,ఇప్పలగూడెం సర్పంచ్ 2 వార్డు మెంబర్ 2,అంగడికిష్టాపూర్ సర్పంచ్ 3,వార్డు మెంబర్ 3,క్లస్టర్ -3లో ఎర్రవల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎర్రవల్లి సర్పంచ్ 2,వార్డు మెంబర్ 8,నరసన్నపేట్ సర్పంచ్1,వరదరాజపూర్ సర్పంచ్ 3,క్లస్టర్-4లో
దామరకుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో దామరకుంట సర్పంచ్2,వార్డు మెంబర్2,కర్కపట్ల సర్పంచ్2,వార్డు మెంబర్1,కాశిరెడ్డిపల్లి సర్పంచ్3,వార్డు మెంబర్1,శివార్ వెంకటాపూర్ సర్పంచ్ 1 నామినేషన్ లు దాకలు చేశారు.

## ఐఎంఏ అధ్యక్షులుగా డాక్టర్ రామస్వామి ఎన్నిక

### -రామస్వామిని సత్కరించిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు,సభ్యులు

కావలి,
పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు,ప్రముఖ వైద్యులు కరోనా సమయంలో పట్టణ ప్రజలందరికీ విస్తృతంగా ధైర్యంగా ట్రీట్మెంట్ ఇచ్చిన సహృదయులు,డాక్టర్ మంచికంటి రామస్వామి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికై బాధ్యతలు తీసుకున్న సందర్భంలో మహాదాత,మనసున్న దాత, గుప్తదాత,అయినటువంటి డాక్టర్ రామస్వామిని కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆధ్వర్యంలో వారిని శాలువా తో సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్,ఒరుగంటి రమేష్, తటవర్తి వాసు,గాథంశెట్టి మధుసూదన్,నందకిశోర్, అనుమలశెట్టి శివ తదితరులు పాల్గొన్నారు.

## తర్లుపాడులో మార్కాపురం జిల్లాపై టీడీపీ సంబరాలు

తర్లుపాడు
తర్లుపాడు మండల కేంద్రమైన స్థానిక బస్టాండ్ సెంటర్లో, మార్కాపురం జిల్లా ఏర్పాటు సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, మార్కాపురం జిల్లా సాధనలో కృషి చేసిన ముఖ్యమంత్రి కి డిప్యూటీ సి ఎం కొణిదెల పవన్ కళ్యాణ్ కి స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ నాయకులు మార్కాపురం జిల్లా ఏర్పాటు వల్ల ఈ ప్రాంత ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రజలు తమ పనుల నిమిత్తం ఎక్కువ దూరంప్రయాణించాల్సిన అవసరం తప్పుతుంది.జిల్లా కేంద్రంగా మారడం వలన ప్రాంత అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు, ప్రాధాన్యత పెరుగుతాయి.విద్యా, వైద్య రంగాలలో మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో తర్లుపాడు మండల టీడీపీ అధ్యక్షుడు ఉడుముల చిన్నపరెడ్డి, మాజీ జడ్పిటీసి రావి బాషాపతి రెడ్డి, మాజీ సొసైటి చైర్మన్ వెలుగొండారెడ్డి,తర్లుపాడు మండల సీనియర్ నాయకులు కంచర్ల కాశయ్య, పుచ్చమతల గోపీనాథ్ చౌదరి, ఈర్ల వెంకటయ్య,తర్లుపాడు గ్రామ అధ్యక్షులు: గౌ తు కట్ల సుబ్బయ్య,టీడీపీ సీనియర్ నాయకులు నంబుల లక్ష్మయ్య, కాళంగి పెద్ద శ్రీనివాసులు,గోసు వెంకటేశ్వర్లు,కందుల చిట్టిబాబు,గుర్రపుశాల నరసింహ, రోసప్ప నాయుడు. వెన్నావెంకటరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు నంద్యాల కాశయ్య,బొంబాయి వలి,క్లస్టర్ ఇంచార్జీ మేకల వెంకట్, ఐటిడిపి అధ్యక్షులు డి శ్యామ్ ప్రతాప్,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఐఎంఏ అధ్యక్షులుగా డాక్టర్ రామస్వామి ఎన్నిక

### రామస్వామిని సత్కరించిన వాసవి క్లబ్ సేవన్ లైన్స్,సభ్యులు



కావలి,
పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు,ప్రముఖ వైద్యులు కరోనా సమయంలో పట్టణ ప్రజలందరికీ విస్తృతంగా ధైర్యంగా ట్రీట్మెంట్ ఇచ్చిన సహృదయులు,డాక్టర్ మంచికంటి రామస్వామి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికై బాధ్యతలు తీసుకున్న సందర్భంలో మహాదాత,మనసున్న దాత, గుప్తదాత,అయినటువంటి రామస్వామి కి కావలి వాసవి క్లబ్ సేవన్ లైన్స్ సభ్యులుఆధ్వర్యంలో వారిని శాలువా తో సత్కరించి అభినందనలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో అనుమలశెట్టి శివ,పాదర్తి నాగరాజు,సువర్ణ హోమ్ నీడ్స్ శ్రీనివాసులు, పొన్నారు మల్లి, గాథంశెట్టి మారుతి,సోమిశెట్టి సునీల్ ,తదితరులు పాల్గొన్నారు.

# మిస్సింగ్ కేసు నమోదు



అక్షర విజేత మల్యాల కొండగట్టు
మల్యాల మండలం నూకపల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీ కి చెందిన తునికి ప్రమీల(70) 26వ తేదీ బుధవారం ఉదయం 8 గం.ల సమయంలో ఇంట్లో నుండి బయటకి వెళ్లి తిరిగిరలేదని ఆమె గురించి ఎంత వెతికినా ఆచూకీ దొరకలేదని కొడుకు తునికి నరేష్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.తునికి ప్రమీల చమన ఛాయా రంగు,ఎత్తు సుమారు 5 అడుగులు,ఇంటి నుంచి బయటకు వెళ్ళేటప్పుడు గోధుమ రంగు చీర ధరించిందని తెలిపారు.

# ఎన్యూమరేటర్లు లకు శిక్షణ






అక్షర విజేత మల్యాల కొండగట్టు
మల్యాల మండల కేంద్రంలోని రైతు వేదిక లో గురువారం 7వ చిన్న తరహా నీటి వనరుల గణన మరియు 2వ జలాశయంల గణన కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ వసంత ఆధ్వర్యంలో ఎన్యూమరేటర్లు లకు క్షేత్ర స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు అనంతరం గ్రామంలో ఉన్న చెరువులు,బావులు మరియు ఇతర నీటి వనరులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మొబైల్ అప్ ద్వారా డిజిటల్ పద్ధతి లో గణన చేసి నమోదు చేశారు.కార్యక్రమంలో డిపిఓ సత్యం,చార్జ్ ఆఫీసర్ తహసీల్దార్ వసంత,ఎంపీడీవో స్వాతి,డివైఎస్ఓ రామకృష్ణ, రాజేశం మరియు ఎంపీఎస్ఓ దివ్య,ఏపీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు

### -.కండువాకప్పి ఆహ్వానించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్, బీజేపీ గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. గురువారం నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో సిరికొండ మండలం చిన్న వాల్గొట్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణేష్ సహా పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారి వెంట మాజీ ఉప సర్పంచ్ ప్రసాద్, సంతోష్,చిన్న గణేష్,దాసు,వీడీసీ చైర్మన్ గంగారెడ్డి,భాస్కర్ రెడ్డి, రాజారెడ్డి,రమణ గౌడ్, బొర్రయ్య, గంగారెడ్డి, ఒగ్గెరి స్వామి,హరిదాస్ తదితరులు కాంగ్రెస్ కండువా ధరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. పార్టీలో చేరిన నాయకులు గ్రామాల్లో సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతం చేయాలన్నారు. స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. తద్వారా గాడ్కోల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగారెడ్డి,మండల ఎసి సెల్ అధ్యక్షుడు సంద్ర శంకర్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారి వెంట జ్ఞానేందర్, భరత్,రఘు, అజయ్, రంజిత్ లు చేరికయ్యారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, సిరికొండ మండల అధ్యక్షుడు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రన్న, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# దామరకుంట సర్పంచ్ గా కృష్ణ యాదవ్ నామినేషన్ దాఖలు



అక్షర విజేత గజ్వేల్ :
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం దామరకుంట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కృష్ణ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలతోమహిళలతో పెద్ద ఎత్తున ర్యాలి గా బయలు దేరి దామరకుంట గ్రామపంచాయతీ కార్యాలయం లో ఎన్నికల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో పత్తి బాబు పత్తి రమేష్, నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చేబర్తి గ్రామసర్పంచ్ అభ్యర్థిగా ర్యకం యాదగిరి, నామినేషన్ దాఖలు



అక్షర విజేత గజ్వేల్ :
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం చేబర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ర్యకం యాదగిరి మర్కూక్ గ్రామపంచాయతీ కార్యాలయం లో ఎన్నికల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. వారితోపాటు బబ్బురిమల్లేష్ గౌడ్, బబ్బురి అనిల్ గౌడ్, నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల కేంద్రాన్ని సందర్శించిన ఎన్నికల అధికారి, జయదేవ్ ఆర్య.స్థానిక ఎస్ఐ దామోదర్



అక్షర విజేత గజ్వేల్:
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ల కేంద్రాన్ని సందర్శించిన ఎన్నికల అధికారి,జయదేవ్ ఆర్య.స్థానిక ఎస్ఐ దామోదర్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభ్యర్థుల నామినేషన్లు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5గంటల వరకు స్వీకరించడం జరుగుతుంది అన్నారు.నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు మరో ఇద్దరిని మాత్రమే లోపలికి అనుమతి ఇస్తారని,3రోజుల పాటు మొదటి నామినేషన్ స్వీకరించడం జరుగుతుందని,క్లస్టర్ లలో అన్ని సౌకర్యాలు అందించామని తెలిపారు.

# నిర్మల్ జిల్లాలో తొలి సర్పంచ్ ఏకగ్రీవ ఎన్నిక... వాస్తాపూర్ గ్రామస్తుల ఆదర్శ నిర్ణయం!



అక్షరవిజేత మామడ:నిర్మల్ జిల్లా మామడ మండలం వాస్తాపూర్ లో గ్రామపంచాయతీ పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన ఆడం భూమాభాయి ని సర్పంచ్ గా, వస్తాపూర్ గ్రామానికి చెందిన పెందుర్ సంతోష్ ఉపసర్పంచ్ గాను వీరితో పాటు ఎనిమిది మంది వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2019 లో గ్రామ పెద్దలు చేసుకున్న ఒప్పందం ప్రకారం సర్పంచ్ ఎన్నికలు జరిగినపుడు వస్తాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తిని సర్పంచ్ గాను ఇపుడు రాంపూర్ గ్రామనికి చెందిన వ్యక్తిని సర్పంచ్ గా ఎన్నుకోవడం జరిగింది. కాగా గ్రామస్తుల సమష్టి నిర్ణయం ద్వారా ప్రభుత్వం నుండి వచ్చే లక్షల రూపాయల తమ మారుమూల గ్రామ రూపురేఖలు మార్చవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన ఎన్నికల అధికారి




అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక ఎలక్షన్ సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా జిల్లా ఎలక్షన్ అబ్జర్వర్ ఐఏఎస్ బి. భారతి లక్పతి నాయక్, జిల్లా అదనపు కలెక్టర్ ఎం నాగేష్ సందర్శించారు. నామినేషన్ల దాఖలు చేయడానికి వచ్చిన అభ్యర్థులను నామినేషన్ కేంద్రంలో దరఖాస్తు స్వీకరించిన తర్వాత వీలైనంత తొందరగా పంపించాలి అని చెప్పారు. ఎంపీడీవో ఎమ్మార్వో కార్యాలయాల పరిసరాలను పరిశీలించారు. మెదక్ జిల్లాలోని పలు ఎలక్షన్ కేంద్రాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షాకీర్ అలీ, ఎంపీ ఓ క్రాంతి కుమార్, తాసిల్దార్ శ్రీనివాస్, అరే రమేష్ ఎన్నికల అధికారులు తదితరులు ఉన్నారు.



# ఉద్యోగాలుఇచ్చేంతవరకు కార్మికుల ఆందోళనఆగదు.

## -రాష్ట్ర కార్యదర్శి పోరుమామిళ్లసుబ్బారాయుడు హెచ్చరిక.

ఎమ్మిగనూరు నవంబర్ 27 ఎమ్మిగనూరులోచనిపోయిన13 మంది పారిశుద్ధ్య కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని వారి కుటుంబ సభ్యుల తో ఏఐటీయూసీ,ఐఎఫ్టియు ఆధ్వర్యంలోనిర్వహిస్తున్నటువంటి రిలే నిరాహార దీక్షలు 11వ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ శివకృష్ణ అధ్యక్షత వహించగా ఈరోజు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బారాయుడు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ము నెప్ప ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు మున్సిపల్ పరిధిలో కరోనా సమయం నుండి మున్సిపల్ పారిశుద్ధ్య విభాగంలో విధులు నిర్వహిస్తూ చనిపోయిన 13 మందికార్మికుల కార్మికుల పిల్లలకు ఔట్సోర్సింగ్ జీవో నెంబర్ 25 ప్రకారం 2 లక్షల రూపాయలు వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.5 సంవత్సరాలుగా ఈ న్యాయమైన కార్మికుల సమస్యను నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇచ్చేంతవరకు ఆందోళన కొనసాగించాలని వారు కార్మికులను దేశించి మాట్లాడారు. ఐదు సంవత్సరాల నుండి కార్మికులకు ఎక్స్గ్రేసి ఇవ్వకుండా ఉద్యోగాలు ఇవ్వకుండా మున్సిపల్ కమిషనర్ఎందుకు నిర్లక్ష్యం వహించారు అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారుమున్సిపల్ కౌన్సిల్ చనిపోయిన వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని తీర్మానం చేసిన ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి రెకమెండ్ చేసిన కలెక్టర్ సంతకం పెట్టిన ఎందుకు ఉద్యోగాలు కార్మికుల పిల్లలకి ఇవ్వకుండానే వారు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.అదే విధంగా మున్సిపల్ కార్మికులకు ఇవ్వాల్సినటువంటి కొబ్బరి నూనె సబ్బులు, యూనిఫామ్ స్టిచ్చింగ్ చార్జీలు,సరెండర్ లీవ్ డబ్బులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శితిమ్మగురుడు,పట్టణ కార్యదర్శి విజయేంద్ర,సిపిఐ ఎమ్మిగనూరు పట్టణ కార్యదర్శి





జి.రంగన్న,మండల కార్యదర్శి రాజీవ్,ఐఎఫ్టియు నాయకులుకుమారు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎల్లప్ప, ప్రతాప్,శివ,యోహాన్,ఈరన్న,రాముడు,హరీఫ్,రంగన్న,శాంతప్ప,నాగరాజు,మల్లన్న, తదితరులు నాయకత్వం వహించారు

# వాల్మీకుల ఎస్టి అంశం పైన పార్లమెంటులోనా ప్రస్తావన చేయండి....

## బివిఎస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారెళ్ల అంజి

పత్తికొండ టౌన్ నవంబర్ 27
పత్తికొండ: బోయ వాల్మీకి సమితి బిబిఎస్ సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కర్నూలు జిల్లా ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే యోగేష్ కు వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ అంశంపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం బోయ వాల్మీకి సమితి బివిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మారెళ్ళ అంజి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ గారు 2018 లో మడకశిరలో మరియు 2023 జోడి యాత్ర సందర్భంగా కర్నూల్ జిల్లా కు వచ్చినప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వాల్మీకుల ఎస్టి పునర్దన చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కేంద్రంలో నా కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాలేదు కానీ పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదాలో ఉన్నారు. పార్లమెంటులో వాల్మీకి అంశాల పైన ప్రస్తావించాలి. మా వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ పునర్దన అంశం పైన సభల లో, యాత్రల సందర్భంగా మరియు ఎన్నికలు సమీపం వచ్చినప్పుడు మాత్రమే కాంగ్రెస్ పార్టీ మాట్లాడడం జరుగుతుంది. అధికారంలో లేకపోయినా కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదాలో ఉన్నారు కాబట్టి మా వాల్మీకిల ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ అంశం పైన పార్లమెంటులోనా ప్రస్తావన చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బివిఎస్



పత్తికొండ డివిజన్ అధ్యక్షులు మహేందర్ నాయుడు, దూదికొండ ఏవి నాయుడు, పెద్దవూల్తి తాయన్న, ఎద్దులదొడ్డి , తుగ్గలి హనుమంత తదితరులు పాల్గొన్నారు

# రైతులు పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత ఈ ప్రభుత్వానిదే

-రైతన్నా-మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత....-త్వరలో ముఖ్యమంత్రి ఒక మంచి పథకాన్ని తీసుకురాబోతున్నారన్న సునీత....

-పొలం పిలుస్తోంది, మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత.... -రైతులకు అధికారులు నిత్యం అందుబాటులో ఉండాలని సూచన....



రాప్తాడు ఎడిటర్ నవంబర్..27
రాప్తాడు:రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధరలు కల్పించే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం మాదాపురం పంచాయతీ కొత్త గాదిగకుంట గ్రామంలో రైతన్నా–మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామ సమీపంలో ఉన్న అక్కమ్మ గార్ల గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాదాపు 5ఎకరాల విస్తీర్ణంలో 5వందల చింత మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే సునీత స్వయంగా మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం పలువురు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం గురించి, అలాగే గత 17 నెలలుగా ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పంటల సాగు దగ్గర నుంచి దిగుబడుల వరకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి తెగుళ్ల విషయంలో ఎలాంటి మందులు వాడాలి వంటి వాటి మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పశువులకు సంబంధించిన దానాను కూడా రైతులకు 50% సబ్సిడీతో అందజేశారు. గడ్డికి సంబంధించి జొన్నలు కూడా పంపిణీ చేశారు. గొర్రెలు, మేకలకు ఎలాంటి రోగాలు రాకుండా ముందస్తుగా వ్యాక్సినేషన్ ను కూడా అందజేశారు. సమీపంలోని అరటి తోటలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. అరటి పంటను పరిశీలించి దిగుబడులు ఎలా ఉన్నాయి.. ధరలు ఎంత మేర ఉన్నాయి అన్నది రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుల కోసం అనేక కార్యక్రమాలు తీసుకొచ్చిందన్నారు. పూర్తి స్థాయి సబ్సిడీతో డ్రిప్, స్ప్రింక్లర్లు అందజేస్తోందన్నారు. సబ్సిడీతో గోకులం షెడ్లు కూడా నిర్మాణాలు చేపట్టిందన్నారు. విత్తన సబ్సిడీ దగ్గర నుంచి పశువులకు అవసరమైన వ్యాక్సిన్ వరకు అన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు అందజేస్తుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఇప్పటికే 14 వేల రూపాయలు రైతులు అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం పార్టీలు చూసి కులాలు చూసి పథకాలు అమలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం మాటలతో రైతులకు చేసిందేమీ లేదని విమర్శలు చేశారు. ప్రస్తుతం మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టినట్లు వివరించారు. నాటిన ప్రతి మొక్క రేపు మహావృక్షం కావాలని దాని వలన రైతులకు ఆదాయం చేకూరాలన్నారు. మొక్కలు కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. మరోవైపు రైతులందరూ ఒకే రకం పంటలు సాగు చేయ వద్దన్నారు. పంట దిగుబడులు వచ్చే సమయానికి మార్కెట్లో ఏ పంటకు ధరలు ఉంటాయన్నది అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం కొన్ని పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని మేము ప్రతి రైతు తరపున ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారని.. రైతులందరికీ లాభం చేకూర్చేలా త్వరలో ఒక మంచి పథకాన్ని తీసుకురాబోతున్నట్లు ఆమె వివరించారు. రాప్తాడు నియోజకవర్గంలో రిజర్వాయర్లన్నీ పూర్తిచేసేలా చూస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే సునీత వివరించారు.



# రైతన్నా మీకోసం వస్తున్నాం

## కరపత్రాలు ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన....

## నలకదొడ్డి టిడిపి అధ్యక్షులు బత్తిన రాజశేఖర్....

పత్తికొండ రిపోర్టర్ నవంబర్..27
పత్తికొండ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'రైతన్నా మీ కోసం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే గురువారం మండల పరిధిలోని నలకదొడ్డి గ్రామంలో ఎమ్మెల్యే కేఈ.శ్యాంకుమార్.టిడిపి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్ లు ఆదేశాల మేరకు టిడిపి గ్రామ అధ్యక్షుడు బత్తిన రాజశేఖర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన పథకాలపై కరపత్రాలు ద్వారా ఇంటింటికి వెళ్లి రైతులకు అందించారు.అందులో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు,ఆధునిక పద్ధతులు అవలంభించేందుకు,ప్రకృతి వ్యవసాయం,టెక్నాలజీ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్,పెట్టుబడి సాయం వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టారని అన్నారు.పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధి కేఈ.శ్యాం కుమార్ తోనే అభివృద్ధి చెందుతుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సచివాలయ పంచాయతీ సెక్రెటరీ దివ్య,టిడిపి నాయకులు రఘు శేఖర్, హరివర్ధన్,మల్లికార్జున,శ్రీనివాసులు, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలపై పనిభారం తగ్గించాలి

## -సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర....

పత్తికొండ
పత్తికొండ:అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం ఆదోనిలో శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నా కార్యక్రమానికి పత్తికొండ ప్రాజెక్టు అంగన్వాడి టీచర్లు వెళ్తున్న దృష్ట్యా పత్తికొండ సి డి పి ఓ లలిత కు



సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర ఆధ్వర్యంలో అనుమతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు పని భారం తగ్గించాలని 26000 గౌరవ వేతనం ఇవ్వాలని టుజీ సిమ్ముల స్థానంలో ఫైవ్ జి ట్యాబులను ఇవ్వాలని ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను అంగనవాడి టీచర్లు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గోపాల్, అంగన్వాడి టీచర్లు సోమేశ్వరి, సాజియా, కృపమ్మ, కాశమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కె.పి.నూతన పెట్రోల్ పంపును ప్రారంభించిన ఎర్రకోట. రాజీవ్ రెడ్డి. ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి





ఎమ్మిగనూరు నవంబర్ 27
కర్నూల్ రోడ్‌లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కే. సునీల్ కుమార్ ఏర్పాటు చేసిన "కె.పి అండ్ సన్స్" పెట్రోల్ పంప్‌ను వైయస్సార్ కాంగ్రెస్ ఘనంగాప్రారంభించారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో పార్టీనాయకులు,కార్యకర్తలు,వ్యాపారవేత్తలు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూప్రజలకు నాణ్యమైనఇంధనాన్ని,వేగవంతమైన సేవలను అందించాలనే లక్ష్యంతో ఆధునిక సదుపాయాలతో ఈ పెట్రోల్ పంప్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రాంతీయులకు, ప్రయాణికులకు, రైతులకు ఈ పెట్రోల్ పంప్ ఎంతో సౌకర్యాన్ని అందిస్తుందని తెలిపారు. ప్రాంత అభివృద్ధికి తోడ్పడే ఈ సేవా కార్యక్రమానికియాజమాన్యానికిశుభాకాంక్షలుతెలియజేశారు.కర్నూల్ రోడ్ పరిసరాల్లో నూతనపెట్రోల్.పంపుప్రారంభంకావడంప్రయాణికులకు మరింత సౌకర్యం కలిగిస్తుందని అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్.కాంగ్రెస్.పార్టీనాయకులు,కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు

# కర్నూలు డీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలి'...

## పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ క్రాంతినాయుడు



పత్తికొండ టౌన్ ⁻ బ్యూరో నవంబర్ 27
పత్తికొండ :కర్నూలు జిల్లా డీసీసీ అధ్యక్ష పదవిని యువతకు ఇవ్వాలని ఏఐసీసీ, పీసీసీ అబ్జర్వర్ యోగేశ్, శంకర్లకు పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ క్రాంతి నాయుడు కోరారు. కర్నూలు జిల్లా వెనుకబడిందని తనకు డీసీసీ అధ్యక్షుడుగా అవకాశం కల్పిస్తే అభివృద్ధి పథంలో నడిపిస్తానని నాయుడు కోరారు. జిల్లాలో వలసలు, విద్యా, వైద్య ఉపాధి సమస్యలపై అబ్జర్వర్లకు ఆయన నివేదిక అందజేశారు.

